ఉద్దీపన పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఉద్దీపన పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన కేరళ అధ్యాపక బృందం పర్యవేక్షణలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తామన్నారు. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని పేర్కొన్నారు.

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | జూన్ 26, 2024 | www.navatelangana.com

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎన్ ఎస్ ఎస్ అవార్డుల ఎంపిక కోసం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నుంచి జూలై5వ తేదీలోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంజియూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు సెప్టెంబర్ 24 న ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులు అందజేస్తారని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తాము చేసిన కార్యక్రమాలు ఇతర వివరాలతో జూలై ఐదవ తేదీలోపు ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి జాతీయస్థాయి అవార్డులకు పంపించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం ఎన్ఎస్ఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇసుక, ఒండ్రు మట్టిని అక్రమ రవాణా చేస్తే చర్యలు

- ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ సహించేది లేదు
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితులలో జరగకూడదని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రెవెన్యూ, పోలీస్,ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఇసుక, ఒండ్రు మట్టి, మొరం అక్రమ రవాణా, అదేవిధంగా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు, ఒండ్రు మట్టి సైతం రవాణా చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, దీనిని అరికట్టేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని బృందాలు ఏర్పాటు చేస్తామని, ఈ బృందాలు పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక అందాల్సిన అవసరం ఉందని, మండల స్థాయి బృందాలు, గ్రామస్థాయి బృందాలు బాగా పనిచేసినట్లయితే ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చన్నారు. ఇందుకుగాను డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీ, డివిజనల్ పంచాయతీ అధికారి, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఉన్నచోట మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఈ బృందంలో ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు, అడిషనల్ కలెక్టర్లతో కమిటీగా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా నుండి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా చూడాల్సిన బాధ్యత ఈ బృందాలపై ఉందని కలెక్టర్ అన్నారు. అనుమతించిన ప్రదేశాలలో ఇసుక తవ్వకాలు జరిగే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం జిల్లాస్థాయిలో చిన్నచిన్న వాగులు, పెద్ద వాగులలో, అలాగే గుర్తించిన ప్రదేశాలలో మాత్రమే ట్రాక్టర్లలో ఇసుక తరలించేందుకు మాత్రమే అనుమతిస్తుందని, టిప్పర్లలో ఎలాంటి పరిస్థితుల్లో అనుమతించదని, నదులు వద్ద ఇసుక తవ్వకానికి రాష్ట్ర స్థాయిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఇసుక రీచులు ఉన్నచోట అక్రమ రవాణా అరికట్టేందుకు సీసీ కెమెరాలతో పాటు, ఇసుక వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.అయినప్పటికీ ఒకవేళ ఇసుక అక్రమ రవాణా జరిగినట్లయితే సంబంధిత బృందాల పైన, బాధ్యుల పైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కలెక్టర్ ఆయా డివిజన్ల వారిగా, మండలాల వారిగా ఇసుక అక్రమ రవాణాకు అవకాశాలు ఉన్నచోట తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఇసుక, ఒండ్రు మట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన వారు మాత్రమే వీటిని తీసుకోవాల్సి ఉంటుందని, అలా కాదని ఎవరైనా అక్రమంగా వీటిని తరించినట్లయితేఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టుకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కేంద్రం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో...
సమస్యలను పరిష్కరించాలి

- ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డాక్టర్లు, సిబ్బంది కొరత ఉందని, మంచినీటి సౌకర్యం, ఓపి సేవలు పెంచాలని కోరారు. ఐద్వా ఆధ్వర్యంలో సర్వే మంగళవారం జిల్లాకేంద్ర ప్రభుత్వాస్పత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణుల వార్డులో ప్రతిరోజు 350 మంది వరకు ఓపికి వస్తున్నారని కేవలం ముగ్గురు డాక్టర్లు చూడడం వల్ల సమయం లేక గర్భిణులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సౌకర్యం కు అదనంగా నీటి ట్యాంకర్ ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణులు వృద్ధులు, వికలాంగులకు ఒకటే వరుస లైన్ ఓపీ ఉండటం వల్ల, గాలి వెలుతురు లేకపోవడం వల్ల కండ్లు తిరిగి కిందపడిన సంఘటనలు జరిగాయని తెలిపారు. నర్సుల సిబ్బంది కొరత ఉన్నదన్నారు. గతంలో ఇచ్చిన తల్లి పిల్లలకు కిట్ ఇవ్వడం లేదని అన్నారు. రోగులకు పెట్టే ఆహారము నాణ్యతగా లేదన్నారు. కలెక్టర్ వెంటనే హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి


గ్రామాలలో ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు చూడాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాలరేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలన్నారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్, రోడ్ల నిర్మాణం, పాఠశాలలో మౌలిక వసతులు, రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక వసతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గత నెల రోజులుగా గ్రామాలలో చేపట్టినటువంటి అభివృద్ధి పనుల గురించి వివిధ శాఖల అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రామ్ రెడ్డి, ఎంపీటీసీ జగన్ నాయక్, రాణి, వ్యవసాయ అధికారి వెంకన్న, డాక్టర్ అనురాధ, పి ఆర్ ఏ ఈ ధర్మేందర్, అంగడివాని సూపర్వైజర్ తిప్పర్తి రాధా, విద్యుత్ ఏయి దేవ్ జి నాయక్, ఎంఈఓ మాతృనాయక్, వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నాంపల్లి

ఇటీవల ప్రకటించిన ఎన్ ఎం ఎం ఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్)కు ఎంపికైన నాంపల్లి(పెద్దాపురం) ఆదర్శ పాఠశాల విద్యార్థులు చరణ్య, విఘ్నేశ్వరి, కావ్య, అశ్వేజ్, సామియా లకు నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం షీల్డ్ లను, 5వేల రూపాయల చొప్పున నలుగురికి అందజేసి సర్టిఫికెట్లు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పై తరగతులలో రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పీఎం శ్రీనిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన త్రాగునీటి నల్లాలను ప్రారంభించి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో త్వరలో స్టేజి, వంట గది, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం చేయిస్తాన హామీ ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ పాఠశాలలో నూతంగా చేపట్టిన పలు అభివృది పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి (రాజు), జగన్మోహన్‌రెడ్డి, ఎండి రావూఫ్ మియ, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.



మంచినీటి సరఫరా పై పరిశీలన

నవతెలంగాన-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇంటింటికి మిషన్ భగిరథ నీరు సరఫరా కావటం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆ గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మెరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లులతో పాటు ఇతర ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరును పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు .గ్రామంలో మంచినీటి సరఫరాకు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. గ్రామంలో మంచినీటి సరఫరా కానీ వార్డులను వారు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటింటికి మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్తులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈలు అరుణ్ కుమార్, రమేష్, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణయ్య, మాజీ వైఎస్ ఎంపీపీ బండ క్రిష్ణయ్య, దుబ్బ కుమారస్వామి. మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, గోపగోని నర్సింహ్మా, బోడిగె బాలరాజు, బత్తుల సత్తయ్య, కత్తుల లింగస్వామి, బోడిగె సైదులు, చెరుకు స్వామి పాల్గొన్నారు.

రైతు భరోసాపై...
రైతుల అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులకు రైతు భరోసా పథకం నగదు అందించే విషయమై మిర్యాలగూడలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పది ఎకరాల వారికి సైతం రైతుబంధు అందించాలని, మరికొంతమంది ఐదు ఎకరాల వరకు ఉన్న వారికే అందించాలని, మరికొందరు రైతులు రైతు భరోసాకు ఎకరాల పరిమితి విధించకుండా ప్రతి రైతుకు అందించాలని కోరారు. ఉద్యోగస్తులకు, రియల్ ఎస్టేట్ భూములకు, సాగుకు పనికిరాని భూములకు రైతు భరోసా అందించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పోరెడ్డి నాగమణి,ఏవోలు సరిత, రుషేంద్రమణి కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువజనుల సమస్యలపై సర్వే

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



యువజన సమస్యలపై డీవైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రవి నాయక్ కోరారు. మంగళవారం మండలంలోని తక్కెళ్లపహాడ్, తడకమళ్ళ, ఉట్లపల్లి గ్రామాలలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో యువతి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి, సర్వేలలో వచ్చిన సమస్యలపై పోరాటల రూపకల్పన చేసేందుకు రాష్ట్ర కమిటీ కార్యాచరణ తీసుకుందని తెలిపారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని కోరారు. డ్రగ్స్ మాఫీయపై,నిర్మూలన కోసం విద్యార్థులను, యువకులను చైతన్య వంతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, నాయకులు చౌగాని వెంకన్న, నాగయ్య, రాంబాబు, శేఖర్, నగేష్, కోటి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం పంట సాగుపై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామ రైతు వేదిక కార్యాలయంలో వానాకాలం పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం, చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటు రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన, ఎరువులు, పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ డి రామారావు నాయక్, ఏవో జానిమియా, డివిజన్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, బిటిఎం విక్రమ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బోళ్ల వెంకట్ రెడ్డి ని సన్మానించిన ప్రదీప్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్‌గా ఇటీవలే ఎన్నికైన బోళ్ల వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్‌మంగళవారం సన్మానించారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రైతులకు సరైన న్యాయం జరుగుతుందని, త్వరలో రైతులకు రెండూలక్షల రుణమాఫీ కూడా చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్వాములవారి లింగోటం, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ పాల్గొన్నారు.

బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల ప్రమాదాల బారిన పడి మరణించిన గుడేపూరి రాములు కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.2లక్షల బీమ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొప్పుల ప్రదీప్‌రెడ్డి ,నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా విద్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా విద్య మారిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ లు ఆరోపించారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో డిటి రామకృష్ణారెడ్డి కి వినతిపత్రం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ టెక్స్ బుక్స్ పేద విద్యార్థులకు అందించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికీ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు గానీ నోట్ పుస్తకాలు గానీ ఇవ్వకపోవడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అన్నారు . తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం టౌన్ కార్యదర్శి నుమాన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, సిపాయి, అఫ్రోజ్, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

- వాహనం అదుపు తప్పి ఒకరు ..
- లారీ మీద నుంచి పడి యువకుడుమృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వాహనం అదుపు మృతిచెందిన వ్యక్తి

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందిన ఘటన లు మంగళవారం మండలంలో జరిగాయి.

మిర్యాలగూడ మండలం జాప్తివీరప్పగూడెం గ్రామ సమీపంలో ద్వి చక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన పేయ్యాల శ్రీను వంట పని కోసం మిర్యాలగూడ వెళుండగా రోడ్డుపై ఒక్కసారిగా గేదేలు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి అదుపు తప్పి ద్వి చక్ర వాహనం పై నుంచి కింద పడి గాయాలైయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం నల్గొండ హస్పటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు కుతురు ఉన్నారు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు .

మిర్యాలగూడ మండలం కొత్తగూడెం వద్ద లారీ మీద నుంచి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడు మృతిచెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం బోటిరాంభాగల్ అనే యువకుడు బోర్వెల్ రిగ్గు లారీ పై కూర్చొని వెళ్తుండగా కొత్తగూడెం శివారులో లారీ డ్రైవర్ భాషపాక శంకరయ్య లారీని నిర్లక్ష్యంగా నడపగా ప్రమాదవశాత్తు లారీ మీద నుంచి కిందపడి తీవ్ర గాయాలైయ్యాయి. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని భస్తర్ జిల్లా జాంగూడ నివాసిగా పేర్కొన్నారు .వీరు బోర్ బండి పై పని నిమిత్తం రెండు నెలల కింద మిర్యాలగూడ దగ్గర్లోని చింతపల్లి లో నివాసముంటున్నాడు. ఉంటున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం లోని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక చెందాడని ఎస్ ఐ నరేష్ కుమార్ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రైల్వే గెస్టు హౌజ్ దగ్గరలోని ఖాళీ స్థలంలో నిద్రిస్తూ మృతి చెంది ఉన్నట్లు పేర్కొన్నారు .మృతుని ఒంటిపై బ్రౌన్ కలర్ షర్టు ,నలుపు రంగు షాట్ నెక్కర్ ధరించినట్లు తెలిపారు.మృతున్ని గుర్తించనందున మృతదేహన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చూరి నందు భద్రపరచినట్లు పేర్కొన్నారు . రైల్వే ఓఆర్ హేచ్ కేర్ టేకర్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బిక్కేరు వాగు పై బ్రిడ్జి పలు సమస్యలు పరిష్కారం కోసం నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలకు అదనపు గదులు, మహిళా సంఘం భవనం, బిసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రామంలో 25 కెవి రెండు డీటీఆర్లు, సబ్ స్టేషన్ నుండి గ్రామంలోకి సపరేట్ లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి పుట్టిన ఊరు అయినందున అభివృద్ధి చేయడానికి సానుకూలంగా స్పందించారని వారు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో ఎర్ర యాదగిరి, బోయపల్లి కిషన్, నాయిని అంజయ్య, పయ్యంల రమేష్,చెరుకు సోమయ్య, కె.మల్లేష్ ఉన్నారు.

2

నవతెలంగాణ


సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

ఫైర్‌ఆఫీసర్‌గా సుబ్బరామిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన పస్యా సత్యనారాయణ రెడ్డి నిర్మల దంపతుల పెద్ద కుమారుడు 2023లో విడుదలైన పోలీసు రిక్రూట్మెంట్ ఫలితాల్లో ఫైర్ ఆఫీసర్‌గ ఎంపికయ్యాడు శిక్షణ అనతరం మంగళవారం హుజూర్ నగర్ ఫైర్ స్టేషన్లో ఫైర్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ సిబ్బంది సహకారంతో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఆయన ఎంపిక పట్ల గ్రామ ప్రజలు బంధుమిత్రులు స్నేహితులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం శ్రీనివాసరావు, ఏ రవి బాబు, ఎస్ సురేందర్ రెడ్డి, డి ప్రకాష్ పి శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో... ఇన్‌చార్జిల పాలన

- గాడి తప్పుతున్న విద్యాశాఖ
- ఏండ్లు గడుస్తున్నా భర్తీ కానీ ఎంఈఓ పోస్టులు
- అదనపు భారం మోయలేక అధ్యాపకుల ఇబ్బందులు
- విద్యార్థులు కోల్పోతున్న క్లాసులు
- ఖాళీగా డిప్యూటీ డీఈవో పోస్టులు
- కొన్నేండ్లుగా ఇన్‌చార్జి డీఈఓతోనే నెట్టుకొస్తున్న వైనం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఇన్‌చార్జిల పరిపాలనతో విద్యా వ్యవస్థ గాడి తప్పుతోంది. గత కొన్ని సంవత్సరాల నుండి జిల్లాలోని ఇరవై మూడు మండలాలకు ఎంఈఓలు లేక పోవడంతో విద్యాలయాల పై పర్యవేక్షణ కొరవడింది. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా పోస్టులను భర్తీ చేయకుండా నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తుండడంతో జిల్లాలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టి పోతుంది. కొన్నేండ్ల నుండి జిల్లా కు ఇన్‌చార్జి డీఈఓనే కొనసాగుతున్నారు.ప్రధానంగా సూర్యాపేట జిల్లా గా ఏర్పడినప్పటి నుండి ప్రస్తుతం వరకు డీఈఓ నుండి ఎంఈఓల వరకు ఇన్‌చార్జిలే కొనసాగడం గమానార్హం. కొన్నేండ్లుగా ఇక్కడ ఇన్‌చార్జి డీఈఓ గా అశోక్ పనిచేస్తున్నారు. ఈయన పైనా పలు ఆరోపణలు, విమర్శలు బహిరంగంగా వచ్చినప్పటికీ ఆయనే కొనసాగుతున్నారు. నేటికి కూడా పూర్తిస్థాయి ఎంఈఓలు, డీఈఓ, డిప్యూటీ డీఈఓలు లేకపోవడంతో విద్యా రంగంలో దశ, దిశ చూపే నాథుడే కరువయ్యారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసేందుకుగాను ప్రభుత్వం మాత్రం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు చూపిస్తుంది. కానీ పాఠశాల నిర్వహణలు సక్రమంగా లేక ఫలితాలు అనుకున్న స్థాయిలో రావడం లేదు. పాఠశాల వ్యవస్థ, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన ఎంఈఓ ల నియామకం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

దీంతో జిల్లాలోని 23 మూడు మండలాలకు ఇన్‌చార్జి మండల విద్యాధికారుల తో నెట్టుకొస్తుండడంతో విద్యా రంగం కుంటుపడుతుందన్నే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని ఉపాధ్యాయులు, విద్యారంగ నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్న పాఠశాలలు

ప్రధానంగా ప్రభుత్వం పాఠశాలల బలోపేతం కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెబుతున్నప్పటికీ అత్యంత కీలకమైన ఎంఈఓ లను నియమించక పోవడంతో లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రభుత్వ పాఠశాలలు వెనుక బడుతున్నాయి. ప్రధానంగా జిల్లాలోని 23 మండలాలలో 695 ప్రాథమిక పాఠశాలలు, 84 ప్రాథమికోన్నత, 223 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కాగా ఇందులో కొన్ని భవనాలు కొన్ని సంవత్సరాల కిందట శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలో 359, ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలోని 172 తరగతి గదులకు మరమ్మతులు చేయాల్సి ఉంది. అదేవిధంగా 81 ప్రాథమిక పాఠశాలలు, 14 ప్రాథమికోన్నత, 67 ఉన్నత పాఠశాలలో మురుగు దొడ్లు శిథిలావస్థలో ఉన్నాయి. దాదాపుగా మొత్తంగా 400 పాఠశాలలో మంచినీటి వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. శిథిలావస్థకు చేరిన గదుల మరమ్మత్తులతో పాటు అదనంగా 400 కు పైగా గదులను నిర్మించాల్సిన అవసరం ఉన్నది. ఇది గాక వంట గదులు లేని గదులు దాదాపుగా 300 పైగా ఉన్నాయి. అదేవిధంగా 300కు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయుల అవసరం ఉన్నప్పటికీ విద్యాధికారులు వాటిని భర్తీ చేయకుండా ఎలాగోలా నెట్టుకొస్తున్నారు. ప్రధానంగా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో గల పలు మండలాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది. వీటిల్లో దాదాపుగా 70 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మండల విద్యాధికారుల పోస్టులు 23 మండలాల్లో ఖాళీగా ఉండటంతో



పాఠశాలల పర్యవేక్షణ కరువైంది.

ప్రధానోపాధ్యాయులే ఇన్‌చార్జిల ఎంఈఓలు

ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులను ఇన్‌చార్జి మండల విద్యాధికారులుగా నియమించి వారితోనే ప్రభుత్వం నెట్టుకొస్తుంది. ఇందులో మహమ్మద్ సలీమ్ షరీఫ్ చిలుకూరు, మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓగా పనిచేస్తుండగా కొండేటి గోపాల్ రావు చివ్వేంల, మోతె లలో బుక్యా సైదానాయక్ హుజూర్‌నగర్, మెళ్ళచెరువు, చింతలపాలెం లలో బాణోత్ బాలు నాయక్ జాజిరెడ్డి గూడెం, నాగారం, పానుగోతు చత్రు నాయక్ గరిడేపల్లి, మఠంపల్లి, నెరేడుచర్ల, పాలకీడు లకు బాణోత్ రాములు నాయక్ నూతన్ కల్, మద్దిరాల నకిరికంటి రవి పెన్ పహాడ్ కు ఎడి శైలజ సూర్యాపేట కు,చిట్టా మెల్ల శాంతయ్య తిరుమలగిరి,బోయిని లింగయ్య తుంగతుర్తి మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓలుగా పనిచేస్తున్నారు. ఇందులో కొందరైతే 3,4,5 మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓ లు కొనసాగడం గమనార్హం. దీనివల్ల వీరు తమ పాఠశాలల్లో డ్యూటీలు సక్రమంగా చేయలేక మండలాల వెంట పరుగులు పెట్టడంతోనే తమ సమయం వృథా అయి విద్యార్థులకు సమయానికి క్లాస్ లు చెప్పలేని దుస్థితి,అసౌకర్యం వారికి కలుగుతుంది. దీంతో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరతతో పాటు అదనపు బాధ్యతలు మీద పడడంతో ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి ఎంఈఓలు గా కొనసాగడానికి ఇష్టపడడం లేదు. పూర్తిస్థాయిలో ఎంఈఓ లను నియమించాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ దానిని అమలు చేయడంలో వైఫల్యం చెందింది.

ఇన్‌చార్జి లతో గాడి తప్పుతున్న విద్య

ప్రధానంగా ఇంకా ఇన్‌చార్జిలతోనే విద్య పరిపాలన సాగుతుండడంతో ఫలితంగా జిల్లాలో పాఠశాలల నిర్వహణ గాడి తప్పుతుందనే విమర్శలు బహిరంగంగా నెలకొన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగు పరిచే క్రమంలో విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ లాంటి వివిధ సదుపాయాలను ప్రభుత్వం కల్పించింది. కానీ వాటి అమలు తీరు మండలాలలో ఏ విధంగా ఉన్నదో చూడాల్సిన మండల విద్యాధికారులు లేకపోవడంతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. విద్యా నిర్వహణ బాధ్యతలను నిర్వహించాల్సిన ఎం ఈఓలు ఇన్‌చార్జిలుగా ఉండడంతో పాలనపై పట్టు సాధించలేక పోతున్నారు. ఈ క్రమంలో వారు పర్యవేక్షణ చేయడంలో వారికి సమయం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మండల విద్యాధికారులు పాఠశాలలను పర్యవేక్షించడం, మధ్యాహ్న భోజనం బిల్లులను పంపించడం, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం, విద్యాశాఖ నుండి నివేదికలు పంపడం, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం లాంటివి చేయాల్సి ఉంటుంది. కాగా మండలాలలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి ఎం ఈఓలుగా ఉండడంతో పర్యవేక్షణ క్రమపద్ధతిలో సాగడం లేదన్నే విమర్శలు నెలకొన్నాయి. తరచుగా ఎంఈఓ లు పాఠశాలలను తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. మెజారిటీ మండలాలలో అమలుకు నోచుకోవడం లేదు. ఇన్‌చార్జి ఎంఈఓలు తమ కార్యాలయాలకు మాత్రమే పరిమితమవుతున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు. ప్రభుత్వం విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలంటే జిల్లాలో ఇరవై మూడు మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియమించాల్సిన అవసరం ఉన్నది.

జిల్లాలోని సూర్యాపేట, కోదాడ రెవెన్యూ డివిజన్లకు ఉన్న రెండు డిప్యూటీ డీఈఓ పోస్టులు కూడా నేటికీ భర్తీకి నోచుకోలేదు. కొన్ని రోజుల నుండి ఇవి ఖాళీ గా ఉంటున్నాయి. పూర్తిస్థాయి డీఈవో లేకపోవడంతో విద్యాభ్యాసంతో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగులపై అజమాయిషీ కొరవడింది. దీంతో అన్ని చోట్ల కూడా ఉద్యోగుల ,ఉపాధ్యాయుల ఇష్టారాజ్యం నెలకొంది. కనీసం విద్యా వ్యవస్థ పై ఒక్కసారి కూడా జిల్లాలో రివ్యూ మీటింగ్ పెట్టలేకపోయారు. ప్రభుత్వ పరంగా లోపాలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నప్పటికీ జిల్లాలో విద్యా వ్యవస్థను పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. దీంతో రానున్న పదో తరగతి పరీక్షలలో విద్యార్థుల రిజల్ట్ ఏ విధంగా ఉంటుందోనన్న భయాందోళన తల్లిదండ్రుల నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం లేక జిల్లా మంత్రి కానీ స్పందించి జిల్లాకు డీఈఓ, రెండు డిప్యూటీ డి ఈ వో పోస్టులు, 23 రెగ్యులర్ ఎమ్ ఈ ఓ పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యా వ్యవస్థ బలోపేతం కోసం కృషిచేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేలా చూడాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆసుపత్రి సూపరెంటెంట్ దశరథ్‌కు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మిక సందర్శించారు. జనరల్ వార్డ్, ఎక్రే రూమ్, ప్రయోగశాలను పరిశీలించారు. ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేకరించి రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ను పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్స్ వివరాలను సేకరించారు, డయాలసిస్ యూనిట్‌ను పరిశీలించి రోజుకు ఎంతమంది పేషెంట్లకు డయాలసిస్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డును పరిశీలించి అక్కడ వచ్చిన తొగర్రాయి గ్రామం నుండి వచ్చిన కొండపల్లి దీపికను, గుండ్రాల గ్రామం నుండి డెలివరీకి వచ్చిన మాగీ మేరీని ప్రసూతి సమయంలో అందించిన వైద్య సేవల గురించి వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది అందరూ తమను బాగానే చూసుకున్నారని కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ దశరథ్, మున్సిపల్ చైర్ పర్సన్ సామనేని ప్రమీల, ఆర్డిఓ సూర్యనారాయణ,తాసిల్దార్ సాయి గౌడ్, స్టాఫ్ నర్సులు జ్యోతి, ప్రసన్న, లక్ష్మి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ.. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నేడు (జూన్ 26న) నిర్వహించనున్న ధర్నాలో జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను నిర్లక్ష్యం చేయడంవల్ల ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులను ఇప్పుడు ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అదే పద్ధతులో నెల నెల వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని దీంతో ఏడాది కాలంగా వేతనాలు అందక పూట గడవక కార్మికులు పస్తులతో పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనంతో ఎక్కువగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, లేకుంటే దీర్ఘకాలిక నిరవధిక సమ్మెకు కూడా వెళ్లేందుకు సిద్ధ పడతారని హెచ్చరించారు. అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్‌గా వేతనాలు పెంచాలని, నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిపి మండల అధ్యక్షులు అస్సాన్ మియా, వీరారెడ్డి, రంగారెడ్డి, నాగేశ్వరరావు, కస్తాల నాగరాజు, కాటయ్య, నాగరాజు, రత్నం, కొండలు, షేక్ గౌసు పాల్గొన్నారు.



నీట్ లీకేజీపై నిరసన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్ఎస్‌యుఐ జాతీయ కమిటీ, జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి మరియు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ నిరసనగా ఢిల్లీలోని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌యుఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి రాష్ట్ర కమిటీ నాయకులు రితీశ్ రావు,గొల్ల జాన్, మన్నే జీవన్, రంజిత్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

సంత వేలం పాట

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు సమక్షంలో పురపాలక సంఘం తిరుమలగిరి 2024-25 సంవత్సరంలో పశువుల గొర్రెల మేకల సంత బైబజార్ దళారీ లైసెన్స్ పేడ కబేల ప్రతి బుధవారం నిర్వహించు హక్కును బహిరంగ వేళము ద్వారా తేదీ 02/07 2024 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించబడునని వేలములో పాల్గొను వారు తేదీ 01,/07 2024 సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు పశువుల సంతకు రూపాయలు ఐదు లక్షలు, గొర్రెలు మేకల సంతకు రూ. మూడు లక్షలు, బై బజార్ కు రెండు లక్షలు, డిపాజిట్ కట్టాలని డిపాజిట్లుగా స్టేట్ బ్యాంకు డీడీలు స్వీకరించబడునని, డీడీలు మున్సిపాలిటీ కమిషనర్ తిరుమలగిరి పేరు మీద ఉండాలన్నారు.పాటాదారి యొక్క ఫోటోను పురపాలక సంఘంలో ఇచ్చి రసీదు పొందినవారు వేళములు పాల్గొనుటకు అర్హులని తెలియచేసారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈ నెల 26న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ తెలిపారు. ఈ సదస్సులో మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే దుష్పరిణామాలు చట్ట ప్రకారం ఎదురయ్యే సమస్యలు సాధకబాధకాలు అన్ని కూడా న్యాయవాదులు విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తారని తెలియజేశారు అధిక సంఖ్యలో విద్యార్థులుహాజరై జయప్రదం చేయాలి అన్నారు.

ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు చింతలపాలెం (మల్లారెడ్డిగూడెం) ప్రాంత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి గారి ఆరోవ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సిపిఐ కార్యాలయంలో) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న వీరారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, సారెడ్డి పాపిరెడ్డి, అమీర్ సాబ్, ఉపతల కోటమ్మ గ్రామ కార్యదర్శి దొంగల అంకరాజు, చిత్తలూరి వీరబాబు, అబ్దుల్ భాష, గోనే అంకయ్య, జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ సత్యనారాయణ, తాళ్ళూరి సత్యం, సురేందర్, రామయ్య, చింతల కృష్ణ, కోటిరెడ్డి, ధనంజిరెడ్డి చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

నకిలీ బంగారం పెట్టి రుణాలు పొందిన 8 మంది అరెస్టు

నవతెలంగాణ-హుజూర్నగర్



బ్యాంకులో నకిలీ బంగారం పెట్టి రుణాలు పొందిన 8 మందిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన మంగళవారం గరిడేపల్లి మండల పరిధిలోని రాయిని గూడెంగ్రామంలో చోటుచేసుకుంది. సిఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిని గూడెం గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడాలో నకిలీ బంగారం పెట్టి రూ.53 లక్షల 89 వేలు రుణాలు పొందిన కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. వైకుంటపురం గ్రామానికి చెందిన కేశవరపు రాజేష్ వృత్తి గోల్డ్ స్మిత్, కేశవరపు వర్షిత, చింతకుంట గ్రామానికి చెదిన కొమరపురపు వెంకటాచారి, వైకుంటపురం గ్రామానికి చెందిన కణిత సాయిరాం, ధర్మవరం గ్రామానికి చెందిన ఎర్ర గొర్ల పరుశురాం మరియు దోనేటి ముఖేష్, మోత్కూరి సూర్య, జిల్లేపల్లి నరేందర్ గోల్డ్ స్మిత్, బొమ్మకల్లు గ్రామానికి చెందిన జల్లేపల్లి నరేందర్ బ్యాంకు అప్రైజర్‌గా పని చేస్తున్నాడు. మొదటి ముద్దాయి కేసారపు రాజేష్ కొంతకాలం మిర్యాలగూడలో రాజు గోల్డ్ వర్క్ షాప్‌ని పెట్టి నడిపించాడు నష్టాలు రావడంతో అప్పులు చేశాడు. అప్పులు తీర్చడం కోసం ఏపీలోని తెనాలి మరియు నెల్లూరు నుండి నకిలీ బంగారం గొలుసు తయారు చేయించి ఎవరికీ అనుమానం రాకుండా పార్టీ బంగారంపై ఆల్ మాల్ కేడియం 916 ముద్ర వేయించి గరిడేపల్లి మండలం రాయనుగూడెం గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో పనిచేసే బ్యాంక్ అప్రైజర్ జల్లేపల్లె నరేందర్‌కు రాజేష్‌కు పాత పరిచయం ఉండటంతో తాను తీసుకువచ్చిన బంగారం నిజమైనదని ధృవీకరిస్తే మేనేజర్ లోన్లు మంజూరు చేస్తాడు మంజూరైన లోన్‌లో కొంత శాతం నరేందర్‌కు ఇస్తానని రాజేష్ చెప్పాడు. దానికి అప్రైజర్ నరేందర్ ఒప్పుకున్నాడు. అప్పటినుండి రాజేష్ తన పేరు మీద తన భార్య వర్షిత మరియు అతని చుట్టాలు కొమరపూడి వెంకటాచారి సాయిరాం స్నేహితులు ఎర్ర గొర్ల పరుశురాం దోనేటి ముఖేష్ మోత్కూరు సూర్య పేరు మీద నకిలీ బంగారం పెట్టించి బ్యాంక్ అప్రైజర్‌తో నిజమైన బంగారం అని ధ్రువీకరింపజేసి రుణాలు పొందారు. బ్యాంకు మేనేజర్ మేడబోయిన శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు వీరందరిని అరెస్టు చేసినట్లు సీఐ తెలియజేశారు.

పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



- ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముచ్చటించారు. ముందుగా పాఠశాలలోని స్టాఫ్ రూమ్‌లోగల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు ఎంఇఓ సలీం షరీఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అన్ని తరగతి గదులను పరిశీలించారు, 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు, పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, సబ్జెక్టు, లెక్కలు, ఫిజికల్ సైన్స్‌పై శ్రద్ధ ఎక్కువగా చూపాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో హాజరు ప్రకారం ఉపాధ్యాయులు క్లాస్ రూములలో లేకపోవడం పట్ల కలెక్టర్ వివరాలను ఎంఈఓ సలీం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత సంవత్సరం కంటే పిల్లలు తక్కువగా నమోదు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. బడిబాట కార్యక్రమం నిర్వహించిన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నందిగామ హరీష్ ,మల్లారెడ్డిగూడెం గ్రామ వాసి తో కలెక్టర్ మాట్లాడారు. నయా నగర్ లో ఉన్న బీసీ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నానని కలెక్టర్కు వివరించాడు, హరీష్ ను ఏడవ తరగతిలో తరగతి పరీక్షలలో వచ్చిన మార్కులను పాఠశాల, హాస్టల్లో ఉపాధ్యాయులు, వార్డెన్స్ , వివరాలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన వివరాలను హరీష్ ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుండి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈద్గా, షాదీఖానా నిర్మాణం కోసం స్థలాల పరిశీలన..

పట్టణంలోని సాలార్జంగ్ పేట, తుమ్మర బండపాలెంలో గల ప్రభుత్వ భూమిని ఈద్గా, షాదీఖానా నిర్మాణాల కోసం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉండేలా, రహదారుల నిర్మాణానికి వీలుగా, ప్రశాంత వాతావరణంలో షాదీ ఖానా ,ఇద్గా నిర్మాణాలు చేపట్టే విధంగా ఉండాలని దానికి అనుగుణంగా ఉండే ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కలెక్టర్ ఆర్ డి ఓ సూర్యనారాయణకు తెలిపారు. అక్కడనుండి చిలుకూరు వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం 20 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సాయి గౌడ్, ముస్లిం పెద్దలు అల్తా హుస్సేన్, బషీర్, వార్డు మెంబర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు కల్పించాలంటూ రైతుల ఆందోళన

- అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణంతో రైతులకు ఇబ్బందులు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నుంచి ఖమ్మం వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారిలో కోదాడ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న రింగ్ రోడ్డు వద్ద తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు నిర్మించాలంటూ పలువురు రైతులు మంగళవారం గుత్తేదారు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రింగ్ రోడ్డు చుట్టూ సర్వీస్ రోడ్డు లేకపోవడంతో సుమారు రెండున్నర కిలోమీటర్లు తిరిగి తమ వ్యవసాయ పొలాలకు వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గతంలో వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఉండేవని రోడ్డు విస్తరణలో వాటన్నింటినీ తొలగించి మరలా కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించకుండా సదారు గుత్తేదారు రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్ఎస్పి కెనాల్ పై కల్వర్టు నిర్మించకుండా అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని నేషనల్ హైవే,ఇరిగేషన్, విద్యుత్ అధికారులు, గుత్తేదారులు కల్పించుకొని సర్వే చేసి రైతులకు న్యాయం చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తూములూరి. సీతారామరాజు, భూలోకరావు, వనపర్తి. నరసయ్య, తిరపయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ భూమి స్థల పరిశీలన

నవతెలంగాణ-చిలుకూరు



ఇంటిగ్రేటెడ్ నియోజకవర్గ స్కూలు నిర్మాణానికి కావలసిన స్థలాన్ని మంగళవారం మండల పరిధిలోని సీతారాంపురం గుట్టలలో గల ప్రభుత్వ స్థలమును సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గుట్టలలో స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలన చేశారు స్కూలు నిర్మాణానికి 20 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. స్కూలు నిర్మాణానికి గుట్టలలో ఉన్న భూమి అనుకూలంగా ఉంటుందా లేదా అని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, మండల తాసిల్దార్ ధ్రువ కుమార్, ఆర్ఐ మంత్రప్రగడ సీతయ్య, మండల సర్వేయర్ కనకారావు నాగేశ్వరావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై .. రైతుల సలహాలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా పథకం విధి నిర్వహణలో తీసుకోవలసిన ప్రామాణికల గురించి వివిధ జిల్లాల రైతుల నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి కృష్ణ సందీప్, కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు ఆశాకుమారి, దినకర్,దివ్య, క్లస్టర్ ఏఈఓ డి సంధ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు ఊరుకొండ రాధాకృష్ణ, రంగినేని లక్ష్మి కాంతరావు, విజయ్ కుమార్, మోహన్ రావు, దేవేందర్, మాధవరావు, వెంకులు, నగేష్, దుర్గయ్య, మహబూబ్ ఆలీ, సముద్రాల లక్ష్మయ్య, నాగసరి, తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నాయకులు



నవతెలంగాణ-రామన్నపేట

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్థంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో ఆవరణలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ప్రోగ్రాం కన్వీనర్ ఎనువతుల సురేష్, ప్రోగ్రాం కోకన్వీనర్ దూలం విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు మిర్యాల రాజ్ కుమార్, జంగిలి సత్యనారాయణ, మండల కార్యదర్శి రావుల నరేష్, రచ్చ వినయ్, మిర్యాల జ్ఞానేశ్వర్, కాలేజీ సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐలకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులో ఏఎస్ఐగా పదవీ బాధ్యతలు నిర్వహించి, ట్రాన్స్ఫర్‌పై వలిగొండకు వెళ్తున్న కట్ట మోహన్, కొత్తగా ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన లోకుంట్ల ఆంజనేయులులని స్థానిక యువజన నాయకులు బాల్దే కృష్ణ, ఆలేటి సంతోష్ మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మర్యాదపూర్వక కలిశారు. ఏఎస్ఐలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.



పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సంప్రదాయ చేతివృత్తులు, హస్త కళాకారులు ఆర్థికంగా బలోపేతానికి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విశ్వకర్మ పథకం సమీక్షిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 7,627 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిని గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ స్థాయిలలో పరిశీలించి 3,771 దరఖాస్తులను జిల్లా స్థాయికి పంపడం జరిగిందని, వీటిలో 2,059 దరఖాస్తులను గతంలో రాష్ట్ర స్థాయికి పంపడం జరిగిందని, మిగిలిన 1,712 దరఖాస్తులను రాష్ట్రస్థాయి కమిటీకి పంపడానికి జిల్లా కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు 1059 దరఖాస్తులను ఆమోదం తెలుపగా అందులో 559 మందికి 7 రోజుల శిక్షణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారికి విశ్వకర్మ పథకం లబ్ధి చేకూర్చాలని, విశ్వకర్మ పథకం అమలు, దరఖాస్తు చేసుకునే విధానంపై గ్రామ, పట్టణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశ్యమని, పథకంలో చేరడం వలన విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకొనుటకు కావలసిన శిక్షణ, టూల్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు మద్దతు లభిస్తుందని అన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ, చీపుర్లు, బుట్టల తయారీ, బార్బర్, చెప్పులు కుట్టేవారు, పనిముట్లు, తాళాల తయారీ, శిల్పి, స్వర్ణకారులు, ధోభీ, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని లాంటి 18 కులవృత్తుల వారికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా కుల వృత్తులు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించనుందని అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్‌లైన్‌లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, అట్టి దరఖాస్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీకి పంపుతుందని తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుండి 7 రోజులు, అధునాతన నైపుణ్యానికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణా కాలంలో ప్రతి రోజు 500 రూపాయల భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం 15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా లక్ష, రెండు లక్షలు కలిపి మూడు లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుందని, మొదటి విడతలో 5శాతం వడ్డీతో లక్ష రూపాయల ఋణం అందజేయడం జరుగుతుందని, 18 నెలల్లో చెల్లించాల్సి ఉంటుందని, రెండో విడతలో రూ.2 లక్షలను అందజేయడం జరుగుతుందని, 30 నెలల వ్యవధిలో చెల్లించవలసి ఉంటుందని తెలుపుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ విశ్వకర్మ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా పరిశ్రమల అధికారి జె. రాజేశ్వర్ రెడ్డి, ఎంఎస్ఎంఈ సహాయ సంచాలకులు సుమతి, లీడ్ బ్యాంక్ అధికారి శివ రామకృష్ణ, బి.సి. అభివృద్ధి అధికారి యాదయ్య, ఎస్.సి. కార్పొరేషన్ ఇ.డి. శ్యామ్ సుందర్, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, కమిటీ డొమైన్ ఎక్స్పర్ట్స్ డి.లక్ష్మీనారాయణగౌడ్, ఎస్. మొగులయ్య, ఆర్.నరేందర్, అధికారులు పాల్గొన్నారు.



29న కలెక్టరేట్ ఎదుట ధర్నా

- బొగ్గు గనుల వేలంపాటను నిలిపివేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

మంచిర్యాల జిల్లాలో శ్రావణపల్లిలో ఉన్న బొగ్గు గనులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాటలో ప్రయివేట్ రంగానికి అప్పజెప్పాలని చూస్తుందని, దీనిని వెంటనే ఆపాలని నిరసిస్తూ ఈ నెల 29న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థ సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గును తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేట్ సంస్థలకు బొగ్గు తవ్వడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైద్రాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం దారుణమన్నారు. సింగరేణి ప్రయివేటీకరణ చేయబోమని బూటకపు మాటలు చెప్పి ఇప్పుడు ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తే ఏమి మిగులుతుందని ప్రశ్నించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో దేశంలో ఉన్న ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే 28,747 కోట్ల విలువైన గనులను ప్రయివేట్ సంస్థలకు ఇవ్వాలని చూస్తుందన్నారు. పదేళ్ల కాలంలో 200కుపైగా గనులను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పనని వారు అన్నారని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ నుండి 8 మంది శాసనసభ్యులు, 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నా దీనిమీద నోరు మెదపకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 29న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్రకమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, మండలకార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బొజ్జ బాలయ్య, రాగీరు కృష్ణయ్య పాల్గొన్నారు.



పీర్లకొట్టంకు చెందిన భూమిని ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని పీర్లకొట్టంకు చెందిన భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణం చేశారని తెలుపుతూ మంగళవారం పీర్లకొట్టం ముజావర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పీర్లకొట్టం స్థలాన్ని వెంటనే పరిశీలించి, అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణం చేసిన దానిని తొలగించి, అట్టి భూమిని పీర్లకొట్టంకు ఇప్పించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పీర్లకొట్టం సంఘం నాయకులు చింతకింది అంజయ్యగౌడ్, శంకరయ్య, కిష్టయ్య, పల్చం సత్యం, ఉత్తరయ్య, శ్రీను, పాశం రామాంజనేయులు, ఎమ్‌డి.బాబా, ఎమ్‌డి.గౌస్, నయీమ్, చెవగోని మహేశ్‌గౌడ్, జాను పాల్గొన్నారు.



ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధికారులను కోరారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఒకే ఆధార్ కేంద్రం ఉండటంతో నిత్యం వందలాది మంది రోజుల తరబడి ఆధార్ కేంద్రం వద్ద పడిగాపులు గాయాల్సివస్తుందన్నారు. దూర ప్రాంత గ్రామాల ప్రజలు తమ పనులను మొత్తం వదులుకొని రెండు, మూడు రోజులు తిరగాల్సివస్తుందన్నారు. ఆదార్ కార్డును అప్ గ్రేడ్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించటంతో ప్రజలు బారులు కడుతునీ వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు వేచి చూడలేక అనేక అవస్థలు పడుతున్నారు. గతంలో రెండు ఆదార్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం ఒకే కేంద్రం ఉందన్నారు. వెంటనే అదనపు ఆదార్ కేంద్రం ఏర్పాటు చేసి ప్రతీ గ్రామంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు వేముల మహేందర్, నాయకులు అప్పం సురేందర్, కంకల శేఖర్, కృష్ణ తేజ, తాళ్ళపల్లి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మొహర్రంకు ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



భువనగిరి పట్టణ కేంద్రంలో మొహర్రం పండుగ సందర్భంగా వీధి దీపాలు, మంచినీరు, సానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్‌కు శియాముస్లిం అసోసియేషన్ వినతి పత్రం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల 8నుండి మొహర్రం నెల ప్రారంభమవుతుండగా పట్టణములో గల ప్రతి పీర్ల కొట్టము వద్ద సానిటేషన్, వీధి దీపాలు, మంచినీరు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పట్టణంలో ఉన్న పీర్ల కొట్టాల వద్ద మట్టిదిబ్బలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రజా హుస్సేన్. హుస్సేన్. అద్నన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

స్థానిక యర్రంబెల్లి గ్రామంలో మండల పరిషత్తు భువనగిరి నిధుల నుండి మంజూరు అయిన 1.5 లక్షల రూపాయలతో తుక్కపురం ఎంపిటిసి రసాల మల్లేశం యాదవ్ యర్రంబెల్లి గ్రామములో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండాపురం అనిల్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ ఎక్సైజ్ డైరెక్టర్, నలగొండ ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్, యాదాద్రి జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఆలేరు ఎక్సైజ్ పరిధిలో నాటుసారా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నట్లు ఆలేరు ఎక్సైజ్ సీఐ టీ దీపిక ఆలేర్ పట్టణంలో మంగళవారం తెలిపారు. నాటుసారా నియంత్రణలో భాగంగా తుర్కపల్లి మండలం, శ్రీనివాసపురం గ్రామ పరిసర అటవి ప్రాంతంలో నాటుసారా తయారీకి వినియోగించె బెల్లం పానకం (20 లీటర్ల)ను పట్టుకొని పారబోసినట్లు తెలిపారు. ఇకమీదట నాటుసారా అమ్మిన వ్యక్తుల మీద తగిన చర్యలు తీసుకుంటామని దీపిక హెచ్చరించారు. రాజపేట మండలంలోని పాముకుంటగ్రామనికి చెందిన రమేశ్ తన 2 ఎకరాల సొంత భూమిలో 350 ఈత చెట్లను నాటామన్నారు. ప్రతి యొక్క గౌడ సహకార సంఘం సబ్యులు ఈత, కర్జురా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు తమ బాద్యతగా తీసుకొని పనిచేయాలన్నారు. హరితహారంలో భాగంగా ఈత, కర్జురా మొక్కలు నాటలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై నిరోష, హెడ్ కానిస్టేబుల్ సెమీ కుమార్, కానిస్టేబుల్ రంగయ్య, ఇమామ్, మంజుల, విజయలక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లతో భయాందోళన



నవతెలంగాణ-మోత్కూర్

నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశాల్లో రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా విద్యుత్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం లేదని మున్సిపల్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధాన రహదారి పక్కన రక్షణ గోడ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఉండడంతో పలు సందర్భాల్లో మంటలు మెరుపులు వస్తూ ఉండడంతో వాహనదారులు స్థానిక ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెంలో ఆదివారం రాత్రి ముసుగు వెంకట్ రెడ్డి తన బావి వద్ద యాదిరెడ్డికి చెందిన ఎద్దు 11కివి ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉండడం వల్ల తీగలు తగిలి మృతి చెందింది. పట్టణ పరిధిలో శ్రీ రామలింగేశ్వర ఆలయం ఎదుట, ఆలయం వెనుక భాగాన, పోతాయి గడ్డ సమీపంలో నల్గొండకు వెళ్లే ప్రధాన రహదారి వెంట, మోత్కూరు భువనగిరికి వెళ్లే రహదారి టెలిఫోన్ వద్ద, అంగడి బజార్లో,ఇలా పలుచోట్ల ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లు కిందికి ఉండడంతో ప్రజలు భయాందోలనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక నాయకులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల ప్రమాదాల భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

వ్యవసాయ సహకార సంఘంలో పెరిగిన వృద్ధిరేటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వృద్ధిరేటు పెరిగిందని పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రెండు కోట్ల క్రాఫ్‌లోన్లు ఉండగా, 9.30 కోట్ల క్రాప్‌లోన్ ఇచ్చామన్నారు. గతంలో 65 లక్షల ఎల్టిలోను ఉండగా, ఏడు కోట్ల యాభై లక్షల రూపాయల వరకు పెంచామన్నారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని, డైరెక్టర్ల సహకారంతో గ్రామ గ్రామాన ఎరువులు అందుబాటులో ఉంచేందుకు, ఆలేరు పిఎసిఎస్ కేంద్రంతో పాటు, గొలనుకొండ, కొల్లూరు గ్రామాలలో ఎరువుల షాపులు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో రైతులకు మరింత విస్తృత సేవలు అందిస్తామన్నారు. భూమి ఉన్న రైతులకే కాకుండా, వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులకు ధాన్యం కొనుగోలులో వచ్చిన డబ్బులతో 50 వేల రూపాయల చొప్పున రుణాలు అందజేశామన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి, సీఈవో ఇందూరి వెంకటరెడ్డి, డైరెక్టర్లు కేతావత్ సుందరయ్య, వట్టిపల్లి స్వామి, దారేడ్డి శేఖర్ రెడ్డి, మారుపెల్లి బుచ్చయ్య, బీసా కృష్ణంరాజు, బైరపాక లక్ష్మీ , దడిగి అంజయ్య, కుల సిద్దులు, ఆరే మల్లేశం, గవ్వల నరసింహులు సూపర్వైజర్లు శ్రీనివాస్ రెడ్డి, మధు, రైతులు సిబ్బంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకీ మంత్రిపదవి రావాలని ప్రత్యేక పూజలు



తెలంగాణ-రాజాపేట

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ రాజపేట మండలంలోని శివాలయంలో శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి వారికి కొబ్బరికాయలు మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్ సమర్పించారు. బీర్ల ఐలయ్య సేవాగుణం కలిగిన నాయకుడు అని ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి విశ్రాంతి లేకుండా తన బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రజలకు చేరువగా ఉండే వ్యక్తి అని కొనియాడారు. కరోనా కష్ట కాలాల్లో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు నిలబెట్టినా వ్యక్తి బీర్ల ఐలయ్య అని కొనియాడరు. అలాంటి మంచి నాయకునికి ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పక్షాన రాజపేట మండలం నుంచి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బల్ల యాదేశ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, కేదారి, అంకీతీ బాలయ్య ,గౌటే లక్ష్మణ్, కళ్లెం పాండు, బాలరాజు గౌడ్, గాడి పెళ్లి శ్రావణ్, జేల్లా బిక్షపతి, మంచాల వీరేశం, ఐలేని నవీన్ కుమార్, యాదగిరి ,కాకల్ల శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, రామ్ రెడ్డి, సిద్ధులు ఎన్ఎస్ఏ అధ్యక్షులు శ్రీను ,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా సోదరీమణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీర్ల ఐలయ్య అభిమానులు అందరూ స్వామివారికి టెంకాయలు సమర్పించారు.

అమరుల ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



అమరుల ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదని సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మండలంలోని గుజ్జ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు కుక్కుడాల రంగారెడ్డి, దోడ వినోద్ రెడ్డిలతోపాటు మరో 38 మంది అమరుల వర్ధంతి సభ కుక్కుడాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో బండ శ్రీశైలం మాట్లాడారు. అమరులు పార్టీ నిర్మాణంలో ఎవరికి వారు కృషి చేశారన్నారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం)పై దాడులు జరుగుతున్న సందర్భంలోనూ కుక్కుడాల సంగారెడ్డితో పాటూ మరికొంతమంది అమరులు పార్టీకార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ నిర్మాణాన్ని పటిష్ట పరిచినట్లు గుర్తు చేశారు. అమరుల ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారానే అమరుల ఆశయాలు నెరవేర్తాయన్నారు. అమరుల ఆశయ సాధనలో కార్యకర్తలు పునర్ అంకితం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి,సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిట్ట. రాములు,పార్టీ,వివిధ ప్రజాసంఘాల నాయకులు దొంతగోని అమరేందర్, కొండవీటి మాధవరెడ్డి,బొమ్మ గోని శంకరయ్య,మాజీ సర్పంచ్ చాడ నరసింహ,శ్రీపతి రాంరెడ్డి,దోడ భూపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గాజుల అంజయ్య పంకర్ల యాదయ్య అమరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



గ్రామీణ స్థాయిలో..

క్రీడలను ప్రోత్సహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలని, గ్రామాలలో అనేక మంది మట్టిలో మాణిక్యాలు ఉంటారని వారికి ప్రభుత్వ ప్రోత్సాహం లేక వారి క్రీడా నైపుణ్యాన్ని మరిచిపోయి, ఇతర పనులకు వెళ్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకట్ అన్నారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో క్రీడల పట్ల, క్రీడకారుల పట్ల సరైన శ్రద్ధ పెట్టకపోవడం వల్ల అనేక మంది యువత క్రీడా నైపుణ్యం కలిగి ప్రోత్సహించే వాళ్ళు లేక వారి నైపుణ్యాన్ని మర్చిపోతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి అని వారు అన్నారు. క్రీడా మైదానాలలో క్రీడా సామాగ్రి, నైపుణ్యం కలిగిన యువతను గుర్తించి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వారికి అవగాహన తీసుకురావాలని వారు అన్నారు. వీరితోపాటు మాజీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, మండల అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీకాంత్, నాయకులు నవీన్, ప్రవీణ్, బోల్లెపల్లి కిషన్, పవన్, నరేష్, తదితరుల పాల్గొన్నారు.

చేతి పంపు కు మరమ్మతులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మున్సిపాలిటీ 8వ వార్డు రాంనగర్ ప్రైమరీ స్కూల్ చేతి పంపు చెడిపోగా, స్థానిక కౌన్సిలర్ పంగరెక్కల స్వామి మున్సిపల్ సిబ్బందితో దగ్గర ఉండి రిపేర్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శంకర్, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జూన్ 26, 2024 | www.navatelangana.com

ఘనంగా కౌన్సిలర్ షఫిఉల్లా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 41 వ వార్డు కౌన్సిలర్ షఫిఉల్లా జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక సద్దల చెరువు బతుకమ్మ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షఫి ఉల్లాను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, రమేష్ నాయుడు, సైదిరెడ్డి, అరవింద రెడ్డి,ధర్మ నాయక్, నేరెళ్ల మధు, వల్దాసు దేవేందర్, పెద్దసంఖ్యలో అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దిరాల

బార్య అనారోగ్యంతో చనిపోయి ఆర్థిక పరిస్థితితో తీవ్ర ఇబ్బంది పడుతున్న తన స్నేహితునికి ఆర్థిక సాయం చేసి ఆదుకున్న పరిస్థితి మండలంలోని రెడ్డిగూడెంలో జరిగింది. మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఈర్లాల ఎల్లయ్య బార్య నాగమణి (31) క్యాన్సర్ వ్యాధితో బాద పడుతుండగా భర్త లక్షలు ఖర్చు చేసి వైద్యం అందించిన చివరికి మృతి చెందినది ఆమెకి ముగ్గురు చిన్న పిల్లలు చిన్న వయస్సు లోనే బార్య చనిపోగా ఒక పక్క ఆర్థిక పరిస్థితి, మరో పక్క బార్య చనిపోయిన బాధ లో వునా పరిస్థితిని గమనించిన తన చిన్ననాటి మిత్రులు స్పందించి ఎల్లయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తలచి పదిహేను వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అందజేసిన వారిలో దుగ్యాల గోపి, బరపటి అంజయ్య, బరపటి రవి, బరపటి నాగరాజు, ఈర్లాల కిరణ్ తునికి నరేష్, ఉన్నారు.

ప్రభుత్వ వైద్యులు సాధారణ ప్రసవాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి

- విధులలో సమయపాలన పాటించాలి
- సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వర్షాకాలం ప్రారంభమైనందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ నుండి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని, అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ బృందాలతో మెడికల్ బృందాలు సమన్వయం చేసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నిరంతరం అందించే సేవలలో ఎలాంటి ఆటంకం లేకుండా అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎవరైనా అనధికారికంగా విధులకు గైహాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఆయా అంశాలపై లక్ష్యాన్ని నిర్దేశించడం జరుగుతుందని, ముఖ్యంగా మండల బృందాల ద్వారా అవుట్ పేషెంట్ల సంఖ్యను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తప్పనిసరిగా వైద్యం కోసం వచ్చిన రోగుల నుండి మొబైల్ నెంబర్లు రిజిస్టర్ చేసుకోవాలని, ఓపిని పద్ధతి ప్రకారం నిర్వహించాలని తెలిపారు.ప్రత్యేకించి ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని, సిజేరియన్లు తగ్గించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి ఆశ వర్కర్ సరైన విధంగా పనిచేయాలని గ్రామ స్థాయి బృందంతో కలిసి పని చేయాలని ఆదేశించారు .ప్రతి గర్భిణీ తప్పనిసరిగా వైద్యారోగ్య కేంద్రంలో నమోదు కావాలని, ఒకవేళ ఏఎన్సీ జరగకుండా నేరుగా కాన్పుకు వచ్చినట్లయితే సంబంధిత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు బాధ్యత వహించవలసి ఉంటుందని చెప్పారు. జిల్లాలోని ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో గర్భస్రావాలు నమోదు కావడంపై ఈ అంశాన్ని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ప్రస్తావిస్తూ గర్భస్రావాలు కావడానికి గల కారణాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, ఉప కేంద్రాలు సైతం క్రమ పద్ధతిలో పనిచేయాలని, ఇకపై వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి ప్రతి రెండు వారాలకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు సరైన వైద్యం అందించడమే కాకుండా, మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా వైద్య ఆరోగ్యశాఖ పనిచేయవలసిన అవసరం ఉందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ చక్రవర్తి, డిసి హెచ్ఎస్ మాతృనాయక్ తదితరులు హాజరయ్యారు.

రాత్రిళ్లు రోడ్లపై ఆకతాయిలను, యువకులను కట్టడి చేయాలి

- టౌన్ పీఎస్‌ను సందర్శించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రిపూట యువకుల, ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని యస్పీ సన్ ప్రీత్ సింగ్ పట్టణ పోలీసులను ఆదేశించారు.మంగళవారం స్థానిక టౌన్ పోలీసు స్టేషన్ ను ఆయన సందర్శించి మాట్లాడారు. గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పట్టణంలో గంజాయిని నిర్మూలించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని, నిత్యం తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా పని చేయాలని పేర్కొన్నారు. నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ పీఎస్, సీసీఎస్ పీఎస్‌లను సందర్శించారు.ఎస్పి వెంట డీఎస్పీ రవి, పట్టణ యసై లు కుషలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా విజయలక్ష్మి

- వైస్ చైర్మెన్‌గా తాళ్ల సురేశ్‌రెడ్డి





నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి పాలకవీడు మండలానికి దక్కింది. నేరేడుచర్ల మార్కెట్ కమిటీ నేరేడుచర్ల, పాలక వీడు మం డలాలకు చెందగా పలుమార్లు చైర్మెన్ పదవులు నేరేడుచర్ల మండల వాసులకే దక్కింది. కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ ఈ మారు పాలకవీడు మండలానికి అగ్ర తాంబూలం ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌పదవి బిసి మహిళకు రిజర్వేషన్ కాగా, పాలకవీడు మండలానికి చెందిన బెల్లంకొండ విజయలక్ష్మికి నియామకం జరిగింది. వైస్ చైర్మెన్‌పదవి నేడేచెర్లకు చెందిన బాల సురేష్ రెడ్డికి దక్కింది. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.రఘునందన్ రావు సోమవారం సాయంత్రం ప్రకటించారు. సభ్యులుగా కొడాలి పట్టయ్య, యల్లంచెర్వు బాల్ రెడ్డి, షేక్ బాలసైదా, నల్లమల్ల రాకేష్, మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసుదన్ రెడ్డి, అందె రామకృష్ణ, పడిగపాటి సైదిరెడ్డి, బాండావత్ శ్రీను, దండ సంజీవరెడ్డి, పోలిశెట్టి వినయ్ కుమార్, గుమ్మడెల్లి సోమయ్యను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-నల్లగొండ

మున్సిపల్‌లో పనిచేసే ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం డైలీ వెజ్, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియఎ ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించే కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం మునిసిపల్ కార్మికుల హాజరు పాయింట్ దగ్గర ధర్నా జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అలా చేయడం వల్ల కార్మికులకు నష్టం జరిగిన విషయం గుర్తుకు చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించబోయే 2వ పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కార్యదర్శి పెరిక కృష్ణ, తీగల ఎల్లమ్మ దాసరి జానమ్మ కిరణ్మయి దేవరకొండ నరసింహ దాసరి అనూష తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జిల్లా శిక్షణా తరగతులు జయప్రదం చేయండి



నవతెలంగాణ-చండూరు

ఈనెల 26, 27 నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కేవీపీఎస్ జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివ కమార్ కోరారు. మంగళవారం గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె గ్రామంలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాలు బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో భవిష్యత్తు ఉద్యమాలపై కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్య, దోటి శేఖర్, మల్లేష్, యాదయ్య, నరసింహ, శ్రీను, యాదయ్య, మహేందర్, అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కేవీపీఎస్ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం కరపత్రాలను ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు దండు రవి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ విడుదల చేశారు. ఈనెల 26,27 తేదీలలో నల్లగొండ పట్టణంలో ఎంవీఎన్ ట్రస్ట్ భవనంలో రెండు రోజులపాటు క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 200 మంది హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకర్, సిరిపంగి రామలింగయ్య, చింటు,కోళ్ల సైదులు, దాసరపు ఉపేందర్, పోకల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : మండల కేంద్రంలో మంగళవారం కేవీపీఎస్ సామాజిక శిక్షణాతరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కార్యదర్శి వంగూరు వెంకన్న మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీల్లో నల్గొండలోని ఎంవీఎన్ భవన్‌లో జరిగే సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు గోలి ఎల్లయ్య మండల నాయకులు పెరిక మల్లయ్య ధనరాజు కోటేష్ పాల్గొన్నారు.

రైతులకేదీ భీమా..?



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పంటల బీమా పథకం అమలు అయితే రైతన్నలకు దీమాగా ఉంటుంది. ఆపద కాలంలో రైతులు ఆర్థికంగా నష్టపోకుండా వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది అతివృష్టి అనావృష్టి వంటి పరిస్థితిలో వివిధ చీడపీడలతోనూ రోగాలతోనూ రైతులు ఆర్థికంగా నష్టపోయే సమయంలో ఈ పంటల బీమా పథకం వారికి ఎంతగానో అండగా ఉంటుంది. జూన్ నెల ఒకటవ తేదీ నుండి మొదలయ్యే వాన కాలం సీజన్ నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం కూడా స్పష్టం చేసింది. ఈ పథకం ఈ సీజన్లో సకాలంలో అమలు చేయాలని రైతాంగం కోరుతోంది. ఈ పథకం అమలు చేసినట్లయితే రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నరైతులతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైతులకు ఎక్కువగా లాభం చేకూరే అవకాశాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం రైతులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఖరీఫ్ కంటే కూడా రబి సీజన్లో ఎక్కువగా పంటను నష్టపోయి ఎక్కువగా నష్టాలకు గురవుతున్నారు. ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లి మండలం చింతలపాలెం మేళ్లచెరువు మండలాల్లో కూడా రైతులు పూర్తిస్థాయిలో వేసవిలో నీరు దొరకక బావులు బోర్లను నమ్ముకొని సేద్యం చేసిన పంటలు ఎండిపోయి నష్టపోయారు అదేవిధంగా యాదాద్రి జిల్లాలో వలిగొండ మోత్కూరు మరియు సూర్యాపట మఠంపల్లి మేళ్లచెరువు మండలాల్లోనూ అదేవిధంగా జిల్లాలోని వివిధ వేషాలు మార్కెట్కు ధాన్యం తరలించిన సందర్భంలో కూడ ధాన్యం తడసి రైతులు నష్టపోయారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లోను ఆత్మకూరు ఎస్ మండలంలోనూ కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో దాన్యం నిలిచింది. దాని కొనుగోలు చేయాలని రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు సంవత్సరాల క్రితం ఏప్రిల్ నెలలో కురిసిన వర్షాలకు నల్లగొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సగటున రెండు సీజన్లో కలిపి సుమారు ఉమ్మడి నల్లగొండ జిల్లాల లో120 కోట్ల మేర రైతులకు పంట నష్టం వాటిల్లినట్లు సంబంధిత అధికారులు తెలియ చేశారు. అయినా అటు ప్రభుత్వం నుంచి రైతులకు ఎలాంటి ఆర్థిక భరోసా దక్కటం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం ఏప్రిల్ మొదటి వారం నుంచి అకాల వర్షాలు ఈదురు గాలులకు కోత దశలో ఉన్న పంటలు నేలరాలి పోతున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుండి అప్పటి తెలంగాణలో ఉన్న బారాస ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి రూపాయి కూడా దక్కని దుస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ప్రధానమంత్రి స్పెషల్ బీమా యోజన కొన్నాళ్లు రాష్ట్రంలో అమలు చేసిన కేసీఆర్ సర్కార్ అటు తదుపరి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే బీమా కంటే రైతులు కట్టే ప్రీమియం ఎక్కువగా ఉంటుందని ఈ పథకం అమలను రాష్ట్రంలో నిలిపివేసింది. అప్పటినుండి కేంద్ర ప్రభుత్వం నుండి గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని రైతుల పంటలకు ఎటువంటి బీమా పథకాలు లేకపోవడంతో పంట చేతికి వచ్చే సమయంలో రైతులు ఆర్థికంగా వేలకోట్లలో నష్టపోతున్నారు. దీని నివారించేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ నుంచే పంటల బీమా పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది రైతులు కూడా అదే ఈ సీజన్ నుండే అమలు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఈ వానాకాలం సీజన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మూడు జిల్లాల్లో కలిపి సాగవుతున్న పంటల విస్తీర్ణం 22 లక్షల ఎకరాలు అందులో వరి 11 లక్షల ఎకరాలు పత్తి 10.5 లక్షల ఎకరాలు మిర్చి మరియు ఇతర పంటలు 50 వేల ఎకరాలలో సాగు అవుతుంది. రైతులు 10.30 లక్షల మంది ఉన్నారు. ఈ పథకానికి అయ్యే ప్రీమియం డబ్బులు అన్నీ కూడా ప్రభుత్వమే చెల్లించాలని రైతాంగం కోరుతోంది గతంలో రైతులు పంట రుణాలు తీసుకునే సమయంలో బ్యాంకులు ప్రీమియం డబ్బులు పట్టుకొని మిగతావి రైతులు అందించేవారు. ఇప్పుడు అదే పద్ధతిలో అవలంబిస్తారా లేదంటే పూర్తి మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ పంటల బీమా పథకం పకడ్బందీగా అమలు చేసినట్లయితే రైతులు అతివృష్టి అనావృష్టి ప్రకృతి ప్రకోపాల వల్ల జరిగే నష్టాల నుండి ఆర్థిక భరోసా పొందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ సీజన్ నుండే పంటల బీమా పథకం అమలు అయ్యేలా త్వరితగతం నిర్ణయం తీసుకోవాలని జిల్లా రైతాంగం కోరుతున్నారు.

పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పోషక ఆహార స్థితి గతులపై నివేదికలు అందించాలి
- విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందాలి.మహిళ శిశు సంక్షేమ
- వయోవృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించాలని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ లతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అలాగే కొత్త పుస్తకాలు వచ్చినందున ఆదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిదంగా పోషక ఆహారం లోపంపై జిల్లాలవారిగా నివేదికలు అందించాలని తెలిపారు. దత్తత సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం గృహ సందర్శన నివేదికలు సిద్ధం చేసి వెబ్ సైట్ లో పొందుపర్చాలని అన్నారు. అదేవిదంగా పిల్లలు, వృద్ధులు, వికలాంగుల గృహాలు లేని చోట స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపాలని అలాగే ఉన్న చోట గృహాలకు మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తేవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి జిల్లాలో అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. వయో వృద్ధుల కేసులు త్వరగా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించాలని, ట్రాన్సజెండర్లకు ఐడి కార్డులు అందచేయాలని పేర్కొన్నారు. వికలాంగులకు సదరం క్యాంపులు చేపట్టి అర్హులకు సర్టిఫికెట్ లు అందచేయాలని సూచించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యాబోధనకు ప్రాధాన్యత అలాగే పిల్లలకు నాణ్యమైన పోషక ఆహారం అందాలని అన్నారు. ప్రతి కేంద్రంలో త్రాగునీరుతో పాటు మరుగుదొడ్లు తప్పక వినియోగంలో ఉండాలని అలాగే దత్తత కేసులు, వికలాంగుల రిజర్వేషన్ అమలు, భేటి పడావో.. బేటీ బచావో కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది విధులు బాధ్యతాయుతంగా నిబద్ధతతో చేపట్టాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖపై త్వరలో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ సి.డి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులతో చైర్మెన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అత్యవసరమైన పనులకు నిధుల కేటాయింపు అంశంపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకే టశ్వర్‌నాయక్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని మదనపల్లి గ్రామంలో మంగళవారం పాల సెంటర్ డైరెక్టర్ పదవులకు కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులను నియమించగా, ఇద్దరు అభ్యర్థులు సోకం వెంకటేష్, ఐల స్వాతి డైరెక్టర్లుగా గెలుపొందారు. అనంతరం పాలకవర్గం సభ్యులు కలిసి మందనపల్లి పాల సంఘం కొత్త చైర్మెన్‌గా నోముల వెంకటేష్‌ని ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ఎన్నికైన డైరెక్టర్లు అందరూ కలిసి పరోక్ష పద్ధతి ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన గెలుపు ముమ్మాటికి పాడి రైతుల విజయమని నోముల వెంకటేష్ అన్నారు. పాడి రైతులు మార్పు కోరుకున్నారని, నూతన పాలక వర్గాన్ని ఎన్నుకోవడంలో పాడి రైతులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మాజీ చైర్మన్ కడకంచి కృష్ణ అన్నారు. అనంతరం నూతన డైరెక్టర్లు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ అఫ్ ఇండియా జిల్లాకమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నిక మంగళవారం సభ్యుల సమక్షంలో నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి పరమేశ్వర్ అధ్యక్షతన సమావేశమై యాదాద్రి భువనగిరి జిల్లా నూతన సిఆర్‌పిఎఫ్ఐ (కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం) కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మూడవత్ అశోక్ నాయక్, పెంటపాడు బాలరాజు, గుండు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పులిపలుపుల మహేష్, జాయింట్ సెక్రటరీ మూర్తిగళ్ల శివకృష్ణ, మొరిగాడి సిద్దులు, కోశాధికారిగా మొగిలిపాక బాలకిషన్, జిల్లా లీగల్ అడ్వైజర్ పెంట రమేష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి పరమేశ్వర మాట్లాడుతూ జిల్లాలోని కన్స్యూమర్ల హక్కులను కాపాడ్డానికి నిజాయితీగా పనిచేస్తామని అవినీతికి పాల్పడే వారిని కన్స్యూమర్ చట్టం ద్వారా అవినీతికి పాల్పడకుండా పనిచేస్తామని అన్నారు.

మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-సూర్యాపేట

సుధాకర్ పివిసి అధినేత స్వర్గీయ మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్‌లు అన్నారు. మంగళవారం స్థానిక మారుతి విద్యానికేతన్, సుధా బ్యాంకులలో జరిగిన మీలా సత్యనారాయణ 5 వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. మీలా సత్యనారాయణ మానవుడు కాదని మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయ వేత్తగా, వ్యాపారవేత్తగా మచ్చలేని నాయకుడిగా వెలుగొందారని తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, ఉపాధ్యాయుడిగా, వ్యాపారవేత్తగా, సామాజికవేత్తగా, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సూర్యాపేటను సుధాకర్ పివిసి ద్వారా దేశవ్యాప్తంగా పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. మారుతి విద్యా నికేతన్, బేబీ మూన్ పాఠశాలలను స్థాపించి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించారని తెలిపారు . సుధా బ్యాంక్ స్థాపించి ఎంతోమంది పేదలకు రుణాలు అందించి వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేతలు మీలా మహదేవ్ మీలా జయదేవ్, మీలా వాసుదేవ్, సుధా బ్యాంక్ డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, శంకర్లాల్, శ్రవణ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, రాచర్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయశాఖ ఉద్యోగుల సంఘం కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం నూతనంగా ఏర్పడి మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ అయిన సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు చంద్రిక, కార్యదర్శి బి అనిల్, సంయుక్త కార్యదర్శి వీరబ్రహ్మంలు జిల్లా ప్రధాన న్యా యమూర్తి జయరాజుకి సంఘం కార్యాలయ నూతన భవనాన్ని జిల్లా కోర్టు భవనముల ప్రాంగణములో కేటాయించాలని కోరుతూ ధరఖాస్తు సమర్పించారు. దీనికై న్యాయమూర్తి స్పందిస్తూ భవనాన్ని కేటాయించుటములో తగిన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాంకోటికి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియచేసి జిల్లా ఉద్యోగులు క్రమశిక్షణతో, పూర్తి అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. వారి సంక్షేమానికి ఉద్యోగుల సంఘం మరింత కృషి చేయాలని తెలిపారు.

ఐదేండ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఐదేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో తప్ప ప్రయివేటు స్కూళ్లలో చేర్చుటకు అనుమతించవద్దని మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ల మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూళ్లకు అనుమతించడం వల్ల తల్లిదండ్రులు వాళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు బదులుగా స్కూళ్లకు పంపిస్తున్నారు. ఐదేండ్ల లోపు పిల్లలకు ప్రైమరీ స్కూళ్లకు పంపించుటకు అనుమతించరాదని మండల విద్యాధికారి నరసింహ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు దాడి అరుణ, లలిత, అలివేలు, మంగ, జానకమ్మ, పరమేశ్వరి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

టాక్స్‌స్టాండ్ యూనియన్ అధ్యక్షునిగా రమేష్



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ టాక్స్‌స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా గరిడేపల్లి రమేష్ గెలుపొందారు. మంగళవారం నిర్వహించిన ఎన్నికలలో మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 131 కాగా ప్రత్యర్థిపై 102 ఓట్ల మెజారిటీతో రమేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి సభ్యుడికి రుణపడి ఉంటానని అన్నారు. యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం అధ్యక్షుడిగా గెలుపొందిన గరిడేపల్లి రమేష్ కు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.

అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిబాబా దేవాలయంలో చిమిరియాల గ్రామానికి చెందిన రావూరి రాకేష్ లక్ష్మీ దంపతుల కుమార్తె ఆరాధ్య అన్నప్రాసన కార్యక్రమం సందర్భంగా దేవాలయంలో అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, రావూరి పూర్ణయ్య, నల్లూరి అప్పారావు, అల్సగాని బ్రహ్మయ్య, చిమిరియాల పిఎసిఎస్ చైర్మన్ రఘుపతి, శరభయ్య, మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్, కొత్త బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ రమావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ సేకరణ పనులను వెంటనే ప్రారంభించాలి

- ఎన్నికల కోడ్ తో ఆగిపోయిన పనులను పూర్తి చేయాలి
- ప్రభుత్వ ఆస్తులన్నింటిని సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదే
- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రాజెక్టులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భూసేకరణ, పునరావాస కేంద్రాలపై రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ఎక్కడా పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం వాటిని పూర్తి చేయాలని, మొదటి ప్రాధాన్యత తో పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులన్నీటిని తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ఆర్డీవోలది ముఖ్యపాత్ర అని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ఆస్తులను ఆక్రమించినట్లయితే వాటిని తొలగించడమే కాకుండా, పోలీసులకు సమాచారం అందించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి చెరువులను కాపాడుకునే బాధ్యత ఇరిగేషన్ శాఖ పై ఉందని, ఇందుకు రెవెన్యూ పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు. అనుమతించిన వారు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీలులేదని, ఈ విషయంలో నల్గొండ టీం చురుకుగా పని చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తులన్నింటిని సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందని తెలిపారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు, పనులవారీగా భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులపై సమీక్షించారు. ఈ సమావేశానికి నల్గొండ ఆర్డిఓ రవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్పెషల్ డిప్యూటీ శ్రీదేవి, తహసిల్దారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా, రుణమాఫీ పథకాల అమలుపై ..
మంత్రి వీడియో కాన్ఫరెన్స్

- జిల్లా వివరాలను వివరించిన కలెక్టర్

నవతెలంగాణ-రాజాపేట

రైతుల సలహాలు, సూచనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అందరికి ఆమోదయోగ్యంగా రైతు భరోసా, రుణమాఫీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హైదరాబాదు నుండి మంత్రి రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి, వ్యవసాయ కమిషన్ కోదండరెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందనరావు, సైంటిస్టులతో కలిసి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సుల ద్వారా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. రాజపేట మండల కేంద్రం రైతువేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ పథకాలను చేపట్టబోతున్నందున వాటికి సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. పథకాల అమలుకు సంబంధించి రైతుల నుండి స్వీకరించిన సలహాలు, సూచనలను ప్రభుత్వానికి మెయిల్ రూపంలో వెంటనే పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సైంటిస్టులు పంటల సాగు పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విశదీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రైతు వేదికలలో వారం రోజుల లోపు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతాంగానికి సైంటిస్టులతో, వ్యవసాయ అధికారులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎంపిపి బాలమణి, ఎంపిటిసి డి రాజు, యాదగిరిగుట్ట డివిజన్ ఆత్మ చైర్మన్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఉద్యానవన అధికారి సైదులు, ఎడి పద్మావతి, ఎంఎఓ మాధవి లు ఉన్నారు.



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీపై కేబినెట్ అమోదించడాన్ని హర్షిస్తు భువనగిరి మండలం లోని అనంతారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు గ్రామశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, సల్ల పాండు, రైతులు అంజమ్మ, ఇందిరమ్మ, ఐలయ్య, కళ్లెం.సత్యనారాయణ రెడ్డి,రాజిరెడ్డి, సత్తయ్య, రాజయ్య, మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంగయ్య, మల్లేష్, రాంబాబు, నవీన్, రాజలింగం, వంశి, బండిరాల శివలు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి నిర్ణయం తీసుకున్నందున సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల ఉపాధ్యక్షులు మైలారం వెంకటేష్,మండల కార్యదర్శి బోల్లెపల్లి అశోక్, వెలిశాల కృష్ణ, బిట్టు సుధాకర్, షాబుద్దీన్, గోగు శ్రీహరి, ముద్రబోయిన వెంకటేష్,శ్రీరామ్ బాలకృష్ణ, గోగు మల్లయ్య,తెల్జిరి వెంకటేష్,ఎండి షానూర్, ఎండి రహీం,ముద్రపోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.





పేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదల ఇంటి స్థలాలకు పట్టాలు ఇప్పించి, ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరుతూ మంగళవారం మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కుడ కుడ శివారు సర్వేనెంబర్ 126 లో గల ప్రభుత్వ భూమిలో ఐదు సంవత్సరాల నుండి పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే అనేకమార్లు టిఆర్ఎస్ నాయకులు, పోలీసులు, రెవెన్యూ వారు గుడిసెలు తీసి పేదలపై,పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే ప్రదేశంలో పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు అన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల ఇంటి స్థలానికి శాశ్వత పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల సహాయం చేయించాలని కోరుతూ ఈరోజు మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారినీ నిరుపేదలతో కలిసామన్నారు.దీనికి వారు సానుకూలంగా స్పందించి నిరుపేదల సమస్యల పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె. వాజిద్,జిల్లా నాయకులు సయ్యద్,పార్టీ నాయకులు పిడమర్తి లింగన్న,ఐతరాజు పద్మ,రాజేష్, నారాయణ,మోహన్,గౌరమ్మ, రమణ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బీసీ విద్యార్థికీ పూర్తి ఫీజు చెల్లించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని కోరుతూ మిర్యాలగూడలో ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు ద్వారా ఉత్తరాలు పంపించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గతంలో ఇంజనీరింగ్ విద్య ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకొని ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత బీసీ విద్యార్థుల కు ఇంజనీరింగ్ విద్య అందనీ ద్రాక్షాలా మారిందన్నారు. 10 వేలు లోపు ర్యాంకు నిబంధన పెట్టి చాలామంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ చదివే అవకాశం లేకుండా చేశారన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం వలన ఎంతోమంది పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. నేటి ప్రభుత్వమైన బీసీ విద్యార్థుల పట్ల ప్రేమ చూపించి ఇంజనీరింగ్ చదివే ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్లపూడి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీసీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్, బీసీ యువజన సంఘం నాయకులు పట్టణ నాయకులు హరి, నవీన్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మందుల సామెల్, బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి అని, సంఖ్యా పరంగా ఉన్నటువంటి సామాజిక వర్గ నాయకుడని, పేదవర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న నాయకుడని, అనునిత్యం ప్రజలల్లో తిరుగుతు ప్రజల యొక్క కష్ట సుఖాలు పరిష్కరిస్తున్న నాయకుడని, తెలంగాణ ఉద్యమంలో కూడా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. తుంగతుర్తి ప్రాంతాన్ని పూర్తిగా గత పాలకులు అభిరుద్ధి విషయంలో విస్మరించారాని అని అన్నారు. అందుకనే మంత్రి వర్గంలో ఎమ్మెల్యేకి అవకాశం కల్పిస్తే తుంగతుర్తి ప్రాంతం అభిరుద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాణ కోరుకుంటున్నామని. అన్నారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు గుండాగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలమల్లు, పైళ్ల సోమిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి,తండా సత్తయ్య గౌడ్, గుండా రాములు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, సూదగాని పాండు, మాజీ యూత్ అధ్యక్షులు మెంట నగేష్, భయ్యని రాజు, చిర్రబోయిన కొమురయ్య, కొణతం సత్తయ్య, కూరెళ్ల ఉప్పలయ్య, మోత్కూర్ సురేష్ చారి, కొప్పుల రవీందర్ రెడ్డి, గొలుసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

- అదనవు కలెక్టర్ బిఎస్. లత
- చట్టంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 100 రోజులు స్పెషల్ అవేర్నస్ క్యాంపైన్‌లో భాగంగా నేడు పిసిపిఎన్‌డిటి అలాగే ఎంటిపి చట్టంపై అవగాహనా కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్దారణ పరీక్షలు చేయడం నేరమని అన్నారు. గర్భిణులకు స్కానింగ్ అనేది బిడ్డ ఎదుగుదల తెలుసుకోడానికే తప్ప కడుపులో బిడ్డ జెండర్ తెలిపేందుకు కాదని అలా తెలుసుకొని ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే ఆడపిల్లని చంపేయడం నేరమని అన్నారు. ఈ సృష్టి ఏర్పాటులో మహిళా యొక్క ప్రాముఖ్యత తెలియచేస్తూ నేటి సమాజంలో మహిళల ప్రాధాన్యత గురుంచి వివరిస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంగన్వాడీ, మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్స్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు పి సి ఎన్ డి టి, ఎం టిపి చట్టం యొక్క తీవ్రత గ్రామాలలో అందరికి తెలియచేసేలా అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా: జయ ప్రోగ్రాం ఆఫీసర్, అంజయ్య మీడియా ఆఫీసర్ లు రిసార్స్ పర్సన్స్ గా పిసిపిఎన్‌డిటి, ఎంటిపి చట్టాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్‌లు, ఏఎన్ఎం లు,సఖి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు మరియు సంకల్ప-మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

30 నుండి కేవీపీఎస్ జిల్లాస్థాయి శిక్షణా తరగతులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ఈ నెల జూన్ 30, జూలై 1న సూర్యాపేటలో జరగనున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు మట్టి నాగేశ్వరరావు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో స్థానిక అమరవీరుల భవనంలో కేవీపీఎస్ జిల్లా శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. జిల్లా నలమూలల నుండి ఎంపిక చేయబడిన 200 మంది కేవీపీఎస్ కార్యకర్తలకు రెండు రోజులపాటు వివిధ సామాజికాంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. 26 ఏండ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిన ఘనత దక్కుతుందన్నారు. కులవివక్ష ,అంటరానితనంపై వేలాది మంది కార్యకర్తలు వందలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సుమారు 128 రకాల వివక్ష రూపాలను గుర్తించి వీటిని రూపమాపడానికి ప్రత్యేక కమీషన్ వేయాలని సుదీర్ఘ ఉద్యమం నిర్వహించి ఎస్సి ఎస్టీ కమిషన్‌పై పోరాడి సాధించిన ఘనత కేవీపీఎస్‌కె దక్కుతుందన్నారు. సూర్యాపేటలో నిర్వహించబోయే సామాజిక శిక్షణ తరగతులలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మీసాల వీరబాబు, గొబ్బి అబ్రహం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి. పోసనబోయిన హుస్సేన్, చింతకాయల శంభు లింగం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



భువనగిరి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలతో 26వ వార్డులో చిల్డ్రన్స్ పార్కు నందు డ్రిల్లింగ్ ఆఫ్ బోర్ పనులను భువనగిరి పురపాలక సంఘ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో పార్టీలకతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచి పట్టణ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం 35 వార్డులలో ప్రజలకు ఉపయోగకరమైనటువంటి అభివృద్ధి పనులను చేపట్టి పార్కులను అందుబాటులోకి తీసుకువస్తామని, పట్టణ ప్రజలు మున్సిపాలిటీకి సహకరిస్తూ ప్రతి ఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రతను పాటిస్తూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులారెడ్డి ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, యూత్ సభ్యులు కూరెళ్ల దర్శన్, బట్టు సందీప్, దండు సాయి, పోకల సోమన్న, కొరుపల్లి లక్ష్మారెడ్డి, అసద్, కోడూరి ప్రభాకర్, దాతర పద్మనాభం, సైదుల్ రెడ్డి, రాచకొండ కుమార్ కొడపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

జులై 7న మాదిగల కవాతు

నవతెలంగాణ-రాజాపేట

జులై 7న నిర్వహించే మాదిగల కవాతును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా జులై 7వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు సభను మాదిగలు, మాదిగ ఉప కులాల విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఎంఈఎఫ్ నాయకులు, అంకురి విజయ్ కుమార్ మాదిగ, పెద్దొల్ల సమ్మయ్య మాదిగ, కోయ కనకయ్య మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు, కొమ్ము వేణు మాదిగ, బిచ్చల సన్నీ మాదిగ పాల్గొన్నారు.